BHARATH SAMACHAR DIGITAL

11, ఏప్రిల్ 2026, శనివారం

భారత్ సమాచార్

జూదం ఆడితే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై



భారత్ సమాచార్.నెట్, మెదక్ జిల్లా: పాపన్నపేట మండలంలో జూదం ఆడుతున్న ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పాడ్చాన్‌పల్లి గ్రామ శివారులో రహస్యంగా పేకాడ ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ. 3,485 నగదుతో పాటు ఆరు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. జూదం వంటి వ్యసనాల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

© 2026 Bharath Samachar